LVPEI
So that all may see
LV Prasad Eye Institute

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫిబ్రవరి 2021

**కోవిడ్-19 మహమ్మారితో పోరాడటానికి ప్రస్తుతం జరుగుతున్న టీకా ఉద్యమంలో భారత ప్రభుత్వ భాగస్వాములమవడం మాకెంతో గర్వకారణం.** వ్యవస్థ అంతటా మా ఫ్రంట్‌లైన్ మరియు సహాయక సిబ్బంది టీకాలు వేయించుకుని ఈ ఉద్యమంలో క్రియాత్మకంగా పాల్గొంటున్నారు. 28 రోజుల తరువాత టీకాలు రెండవ రౌండు జరుగుతుంది.




## ఫ్రెడెరిక్ ఎన్ గ్రిఫిత్‌కు మా నివాళులు



2021 జనవరి 14వ తేదీన ఒక ప్రియతమ మిత్రుడు, ఒక గొప్ప దార్శనికుడు మరియు జీవితాన్ని మించిన లక్ష్యమున్న ఒక అపురూపమైన మనీషి ఫ్రెడెరిక్ ఎన్ గ్రిఫిత్‌ని మనం కోల్పోయాము. ఆయన టిష్యూ బ్యాంక్స్ ఇంటర్నేషనల్ మరియు ది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఐ బ్యాంక్స్ స్థాపకులు. ఆయన దృఢమైన మద్దతు ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థకు పునాది వేసింది. ఆసియాలోనే మొట్టమొదటిదైన మన నేత్రనిధి వ్యవస్థ స్థాపనలో మరియు మన అంతర్గత ఉత్పత్తులలో ఒకటైన మెక్‌కారే-కాఫ్మన్ (ఎంకె) కార్నియా పరిరక్షణ మాధ్యమం అభివృద్ధి చేయడంలో మనకు సహాయపడ్డారు. ఆధునిక నేత్రనిధి వ్యవస్థకు ఆయన అందించిన అమూల్యమైన సహకారానికి మరియు కార్నియా సంబంధిత అంధత్వ నిర్మూలనపట్ల ఆయన తీవ్రోత్సాహానికి ఆయన చిరస్మరణీయుడు.

## పురస్కారాలు మరియు గౌరవాలు



ప్రొఫెసర్ డా బాలసుబ్రమణియన్ పరిశోధనా సాఫల్యాలు, నేతృత్వం మరియు మద్దతులకు గుర్తింపుగా అసోసియేషన్ ఇన్ విజన్ అండ్ ఆఫ్థల్మాలజీ (ఆర్వో) ఫెల్లోగా నియోగితులయ్యారు. ఇప్పటివరకూ ఆర్వోకు భారతదేశంనుంచి డా సుభద్రత చక్రబర్తి (ఎల్విపిఇఐలో రిసర్చ్ సైంటిస్ట్) మరియు డా గీతా కె వేముగంటి (ఎల్విపిఇఐలో పూర్వ రిసర్చ్ సైంటిస్ట్)తో సహా కేవలం ముగ్గురం ఫెల్లోలు మాత్రమే నియమితులయ్యారు.





డా రాజ నారాయణన్ మరియు డా సాయన్ బసు టైలర్ అండ్ ఫ్రాన్సిస్‌చే ప్రచురించబడుతున్న ప్రతిష్టాత్మక జర్నల్ సెమినార్స్ ఇన్ ఆఫ్థల్మాలజీ సంపాదకవర్గానికి నియమించబడ్డారు. అదనంగా, డా బసు ఆఫ్థల్మాలజీలో 12:3 ప్రభావ కారకం ఉన్న అగ్రశ్రేణి అకడమిక్ జర్నల్, ది ఆక్యులర్ సర్ఫేస్ జర్నల్, సంపాదకవర్గంలో కూడా చేరారు.



ఆత్మకూరి రామం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ (పిఎంఐఈఎఫ్)కు 2021 సంవత్సర స్ట్రాటజీ ఓవర్ సైట్ కమిటీ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.

## తాజా వార్తలు





సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ఉదార మద్దతుతో సికింద్రాబాద్ అల్వాల్‌లో తెలంగాణా రాష్ట్రంలోని 3వ నగర కేంద్రం ప్రారంభించబడింది. ఔట్‌పేషంట్ సేవలు; గృహ-ఆధారిత సంరక్షణ; మరియు శుక్లం, గ్లకోమా మరియు రెటీనావంటి కంటి సమస్యలకు శస్త్రచికిత్స సేవలతోసహా ఆధునిక ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా సేవలను కేంద్రం అందిస్తుంది. ప్రారంభోత్సవంలో పాల్గొన్నవారిలో శ్రీమతి సుధా కనుమూరి, శ్రీ కృష్ణ కనుమూరి మరియు సాయి లైఫ్ సైన్సెస్ ప్రై లి సీనియర్ టీం సభ్యులు కొందరు ఉన్నారు.



భువనేశ్వర్‌లోని ఎల్విపిఇఐ మిథు తుల్సి ఛత్రాయ్ ప్రాంగణం 16వ స్థాపనా దినోత్సవ వేడుకలు జనవరి 16వ తేదీన ఎన్‌టిపిసి సౌజన్యంతో స్థాపించిన ఒక అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ప్రారంభోత్సవంతో జరుపుకున్నారు. సాయంత్రం న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ డైరెక్టర్ డా అమూల్య కుమార్ పండా "ఛాలెంజెస్ ఇన్ డెవలప్‌మెంట్ అండ్ డెలివరీ ఆఫ్ వాక్సిన్స్" అంశంపై 11వ బిజయానంద పట్నాయక్ స్మారక ఉపన్యాసాన్ని వెలువరించారు.



దృష్టి వైకల్యం ఉన్న వ్యక్తులు మరియు వారి కుటుంబాలకొరకు జీవనాధార నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం నిధుల సేకరణకు ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ ఒక ఫేస్‌బుక్ ప్రత్యక్ష కార్యక్రమం 'ఆర్టిస్ట్స్ యునైటెడ్'ను నిర్వహించింది. తమ కలలను సాకారం చేసుకోవడానికి తమ వైకల్యాలను అడ్డంకులుకానివ్వని పదిమంది అత్యంత ప్రతిభావంతులైన కళాకారుల ప్రదర్శనలు ఇందులో ఉన్నాయి.



విజయవాడలో ప్రత్యేక స్క్లెరల్ కాంటాక్ట్ లెన్సులను పంపిణీ చేసిన మొదటి సంస్థగా కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం నిలిచింది. ఈ ప్రత్యేక లెన్సులు తీవ్రమైన కార్నియా సంబంధిత కంటి సమస్యలున్న రోగులకు మరియు కార్నియా మార్పిడి, కార్నియా చిరుగు సరిచేయడంవంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయించుకున్నవారికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. భారతదేశంలో ఈ ప్రత్యేక లెన్సులను తయారుచేసి, దేశమంతటిలోని నేత్ర సంరక్షణ అందించేవారికి పంపిణీ చేసే ఏకైక సంస్థ ఎల్విపిఇఐ. ఈ నెల లెన్సులు బంగ్లాదేశ్‌లోని వైద్యులకుకూడా పంపబడ్డాయి. ఎల్విపిఇఐలోని బోస్టన్‌సైట్ స్క్లెరల్ మరియు ప్రోజ్ లెన్స్ తయారీ సౌకర్యం అమెరికాలోని బోస్టన్ ఫౌండేషన్ ఫర్ సైట్ భాగస్వామ్యంతో స్థాపించబడింది.

## మా పరిశోధనా విద్యార్థులు మాకు గర్వకారణం





సౌరభ్ కుమార్ (మెంటర్: డా ఇందర్జీత్ కౌర్) మరియు ఆశిష్ మిశ్రా (మెంటర్: డా సుభద్రత చక్రబర్తి) 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్ (ఐసిఎంఆర్) - జూనియర్ రిసర్చ్ ఫెల్లోషిప్ 2020' పురస్కారాన్ని అందుకున్నారు.





గణనీయంగా మొదటిసారి ఒకే సంస్థనుంచి ఇద్దరు విద్యార్థులు ఒకే సంవత్సరం డిసిఈఆర్‌ఎఫ్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. పీహెచ్‌డీ విద్యార్థులు లలిత్ కె అహిర్వర్ (మెంటర్: డా సావిత్రి శర్మ) మరియు సుష్మ విశ్వకర్మ (మెంటర్: డా ఇందర్జీత్ కౌర్) అసోసియేషన్ ఫర్ రిసర్చ్ ఇన్ విజన్ అండ్ ఆఫ్థల్మాలజీ ప్రదానం చేసే డెవలపింగ్ కంట్రీ ఐ రిసర్చర్ ట్రావెల్ ఫెల్లోషిప్ (డిసిఈఆర్‌ఎఫ్)ను 2021 సంవత్సరానికి గెలుచుకున్నారు. వర్చువల్ సమావేశంలో పాల్గొనడమేకాక, వారు ఆరు నెలల గ్లోబల్ మెంటార్షిప్ కార్యక్రమానికి మద్దతునుకూడా అందుకుంటారు.

## శిక్షణ

స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ 13 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో పీడియాట్రిక్ న్యూరో ఆఫ్థల్మాలజీ, ఆక్యులర్ సర్ఫేస్ మరియు సాధారణ లింబల్ ఎపిథెలియల్ మార్పిడులవంటి కొన్ని అభిలషించే మాస్టర్ క్లాసులు మరియు వెబినార్లుకూడా ఉన్నాయి. 690కు పైగా ట్రెయినీలు దీనినుంచి ప్రయోజనం పొందారు.

## వృద్ధుల నేత్ర సంరక్షణ - మబ్బులకు ఒక వెండి కొసమెరుపు



'అద్భుతం' - తన దృష్టి పునరుద్ధరణ ప్రయాణంలో తన ఇంటిగుమ్మంనుంచి మొదలై, హైదరాబాద్‌లోని అత్యుత్తమ సంరక్షణా కేంద్రంవరకూ తను అందుకున్న అధునాతన సంరక్షణను వివరిస్తూ అంటారు 66 ఏళ్ళ ఆకారపు పద్మ. ఆమె రెండేళ్ళ సుదీర్ఘ దృష్టి హాని మరియు ఆఖరుగా పూర్తి దృష్టి నష్టంతో బాధపడ్డారు. పాఠశాలలో అధ్యాపకుడయిన ఆమె కుమారుడు చిరంజీవి ఆమె చికిత్స ఖర్చును భరించలేరు. పరిస్థితిని లాక్‌డౌన్ మరింత కష్టతరం చేసింది. అదే సమయంలో, గృహ-ఆధారిత కంటి సంరక్షణనిచ్చే ఎల్విపిఇఐ సిల్వర్ సైట్ - ఐ కేర్ ఫర్ ది ఎల్డర్లీ కార్యక్రమ బృందం ఒకటి ఆమెను సందర్శించి, ప్రాథమిక పరీక్ష చేసారు. శుక్లం తొలగించే శస్త్రచికిత్సలకొరకు ఆమెను దగ్గరలోని ద్వితీయశ్రేణి కేంద్రానికి పంపారు. ఆమె కేసు కొంత క్లిష్టమైనది. శస్త్రచికిత్సల తరువాత ఆమె రెటీనా వేర్పడటంకూడా జరిగింది. దీనికి అవసరమైన ఆధునిక చికిత్స హైదరాబాద్ ప్రాంగణంలో ఆమెకు చేసారు. "సిల్వర్ సైట్ కార్యక్రమం మా కుటుంబానికి కారుమబ్బుకు వెండి కొసమెరుపువంటిది. ఎల్విపిఇఐ లేకపోతే, మా అమ్మ అంధురాలుగానే ఉండిపోయేది" అన్నారు చిరంజీవి.

## గ్లకోమా - నిశ్శబ్ద చూపు దొంగ



68 ఏళ్ల శ్రీ నాగరాజు కొప్పిశెట్టి గ్లకోమాకు ఫిబ్రవరి 2020నుంచి ఎల్విపిఇఐ విశాఖపట్టణంలోని చికిత్స పొందుతున్నారు. జన్యుపర మరియు వంశపారంపర్య కారకాలు గ్లకోమాకు దారితీయవచ్చని ఆయన కన్సల్టింగ్ డాక్టర్, డా కిరణ్మయి టివిహెచ్ వివరించారు. గ్లకోమా కారణంగా జరిగే పునరుద్ధరించలేని చూపు నష్టాన్ని త్వరిత నిర్ధారణ మరియు చికిత్సద్వారా నివారించవచ్చని, అందుచేత ఆయన కుటుంబ సభ్యులందరూకూడా తప్పనిసరిగా వార్షిక కంటి పరీక్ష చేయించుకోవాలని ఆమె నొక్కి చెప్పారు. ఆమె సలహాను పాటిస్తూ, శ్రీ కొప్పిశెట్టి తన పదకొండుమంది కుటుంబ సభ్యులనూ ఒక సమగ్ర కంటి పరీక్షకోసం తీసుకువచ్చారు. అందులో ఇద్దరికి గ్లకోమా ఉన్నదని నిర్ధారణ జరిగింది. సముచితమైన చికిత్స సూచించబడింది. ఆవిధంగా సరైన సమయంలో కంటిపరీక్ష వారి చూపును కాపాడింది. శ్రీ నాగరాజు కొప్పిశెట్టి వంటి రోగులు నివారించగల అంధత్వ వ్యతిరేక పోరాటంలో మాకు నిజమైన ప్రచారకర్తలు.

## విరాళం ఇవ్వండి - చూపును రక్షించండి, పన్ను ఆదా చేయండి



దృష్టిని అంతంచేసే కంటి సమస్యల రంగంలో పరిశోధనకు మద్దతునివ్వండి. ఎల్విపిఇఐ హైదరాబాద్ ఐ రిసర్చ్ ఫౌండేషన్‌కు ఇచ్చిన విరాళాలకు 100% పన్ను రాయితీ పొందండి.

మా వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్లో విరాళం ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చెయ్యండి.